సంక్రాంతి పండగ కలిగించి ఆనందమును ఇనుమడింపచేయును
దర్బారు కాటుక
(రిజిస్టర్డు)
దర్బారు కాటుక, తిలకం
... తయారుచేయువారు ...
కాంబిర కంపెనీ, బొంబాయి-4.
ఏజెంట్సు: శ్రీ వెంకటేశ్వర ట్రేడింగ్ ఏజన్సీస్, విజయవాడ-1. ఫోన్: 771

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 280 | విజయవాడ 18-1-75 శనివారం | 4 పేజీలు 25 పైసలు

వెలువడింది!
జె.పి. సంపూర్ణ విప్లవం యొక్క
నిజస్వరూపం
-ఇంద్రదీప్ సిన్హా
వెల: 0-75 పైసలు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2.

విశాఖ రేవులో పూర్తి సమ్మె

విశాఖపట్నం, జనవరి 17

విశాఖపట్నంలోని ఓడరేవు, డాక్ కార్మికులు మొత్తం 14 వేల మంది నిన్న అర్ధరాత్రి 12 గంటలనుండి సమ్మె ప్రారంభించారు. ఎ.ఐ.టి.యు.సి.కి చెందిన యూనియన్‌లతోపాటు హెచ్.ఎమ్.ఎస్ క్రింద నున్న ఫెడరేషన్ క్రింద గల కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. క్వార్టర్సును సంరక్షించిన వాటర్, ఎలక్ట్రిసిటీ కార్మికులను అనుపత్రికి సంబంధించిన కార్మికులను సమ్మె నుండి మినహాయించారు. సమ్మె జయప్రదంగా ప్రశాంతంగా జరుగుతోంది.

భద్రం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 17

దేశంలోని అన్ని రేవులలోను పూర్తిగా సమ్మె జరుగుతున్నందువల్ల ఎగుమతి దిగుమతి కార్యకలాపాలు నిలిచిపోయి ఆర్థికవ్యవస్థ సమ్మె జరుపుతున్న రేవు కార్మికుల ప్రతినిధులతో తిరిగి సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా భారత పోర్టు డాక్ వాటర్ ఫ్రంట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. భద్రం నేడొక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సంప్రతింపులు తిరిగి ప్రారంభించేందుకు, అందరి ప్రయోజనాల దృష్ట్యా అనూహ్య యోగ్యమైన ఉద్రిక్తత మరుదుబోయి ఇరువైపులకు యింకా సమయం మించిపోలేదని విశాఖపట్నం పోర్టర్, అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ ఎం. పి. భద్రం ఆ ప్రకటనలో తెలియజేశారు.

సమ్మెచేసిన కార్మికులపై ప్రతీకార చర్యలు తీసుకోబోమని ఆయన హామీ చేశారు. కార్మికులకు కోర్కెలు ఎంత హేతుబద్ధమైనవో వివరించినందుకుగా నౌకాశ్రయ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠికి ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

కులకర్ణి ప్రకటన

బొంబాయి, జనవరి 17

ప్రధాన సమస్యలపై గౌరవప్రదమైన పరిష్కారం కుదిరే వరకూ క్షణాలమీద సమ్మె ఉపసంహరణ నిలుపు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని రేవు కార్మిక నాయకులు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నేడొక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వమూ, రేవు అధికారులూ తమ ముందు పెట్టిన విషయాలని, ముఖ్యంగా కొత్త వేతనాలు అమలు జరపకోయే తేదీ విషయమై ముందు వైఖరి అవలంబించవలసి అయిన అన్నారు.

1974 జనవరినుండి నూతన వేతనాల అమలు జరగాలన్న తమ డిమాండుపై తిరిగి చర్చలు జరిపే ప్రస్తావనే లేదని ఆయన స్పష్టపరిచారు.

కేంద్ర నౌకారవాణామంత్రి శ్రీ త్రిపాఠి నైతిక మంత్రి శ్రీ త్రివేది చర్యలు పురస్కరించుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అయ్యంగార్ విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 17

సమ్మె చేస్తున్న భారత రేవు కార్మికులపట్ల సంప్రదింపులు ప్రకటించవలసిందిగా పోర్టు అండ్ డాక్ వాటర్ ఫ్రంట్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ.ఎస్.కె. అయ్యంగార్ విమర్శించారు.

రేవు కార్మికుల సమ్మెమూలంగా రోజుకు రు. 2 కోట్ల నష్టం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం దురదృష్టకరమైనదని ఆయన అన్నారు. సమ్మెకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నేడిక్కడ ఒక ప్రకటనలో డబ్ల్యు ఎఫ్ టి యు. యు అనుబంధసంస్థ అయిన ట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్‌కు విజ్ఞప్తి చేశారు.

పై మేరకు ఆయన ఆ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శికి కేబుల్ ఎంపారు.

సమ్మెను చట్టవ్యతిరేక చర్యగా ప్రకటించిన ప్రభుత్వం చర్యపట్ల ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ శ్రీ అయ్యంగార్ మద్రాసులో వేరు ఒక ప్రకటన విడుదలచేశారు.

దమిడీకోసం రూపాయలు దండగ

రేవు కార్మికుల సమ్మెమూలంగా రోజుకు రు. 2 కోట్ల నష్టం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం దండగ చేసే విధానాన్ని అవలంబిస్తున్నదని శ్రీ అయ్యంగార్ విమర్శించారు.

ప్రధాన రేవులలో అత్యవసరపరిస్థితి

న్యూఢిల్లీ, జనవరి 17

రేవు కార్మికుల సమ్మె రెండవరోజుకు ప్రవేశించడంతో దేశంలోని 8 ప్రధాన రేవులలో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు.

సమ్మె మూలంగా 46 నౌకలు నరుకులు దింపేవారు లేక వివిధ రేవులలో నిలిచిపోయి వున్నాయి. ప్రస్తుత ప్రతిష్ఠంభనపై పరిష్కారమార్గం కనుగొనేందుకు నౌకాశ్రయాల శాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి రేపు బొంబాయి వెళుతున్నారు.

రక్షణ నిబంధనల క్రింద సమ్మెను ప్రభుత్వం నిషేధించినప్పటికి కార్మిక నాయకులను లేక కార్మికులను అరెస్టు చేయలేదు. చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని అధికార ప్రతినిధి నేడు చెప్పారు.

రేవులలో పనులు నిర్వహించేందుకు సన్నద్ధంగా వుండవలసిందిగా ప్రాంతీయ సైనిక యూనిట్లను వివిధ రేవులవద్ద అధికారులు సమీక్ష చెయ్యడానికి సిద్ధంగా వున్నట్లు కూడా తెలిసింది.

వచ్చే వారం అమెరికాకు బోనియట్ యూనియన్ సంబంధాలపై అమెరికా ఉన్నతాధికారులు సమీక్ష చెయ్యడానికి సిద్ధంగా వున్నట్లు కూడా తెలిసింది.

వచ్చే వారం పెంపు మీద రాయబారి అనటోలిన్ డోబ్రినిన్ స్వదేశం వెళ్లనున్నట్లు సోవియట్ రాయబార కార్యాలయం తెలిపింది. సోవియట్ యూనియన్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి దెబ్బ తగిలిన దృష్ట్యా, సోవియట్ యూనియన్ విదేశాంగ విధానంపై జరిపే పరిశీలనలో పాల్గొనవలసిందిగా డాబ్రినిన్‌ను సోవియట్ యూనియన్ వెనక్కు పిలిపించింది అ మెరికా అధికారులు తెలుపుతున్నారు.

అమెరికాతో వాణిజ్యాన్ని సోవియట్ యూనియన్ నిరాకరించడంవల్ల సామరస్య విధానానికి దెబ్బతగిలిందని నేటి రాత్రి డాక్టర్ కిసింగర్ యిచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూలో తెలిపారు.

సోవియట్ యూనియన్‌నుండి యూదులు స్వేచ్ఛగా వలస వెళ్ళేందుకు అనుమతించవలసిందిగా అమెరికా కోరుతున్నందున, సోవియట్ యూనియన్ అమెరికాతో వాణిజ్యాన్నితిరస్కరించిందని కిసింగర్ అన్నారు.

వాణిజ్య ఒప్పందం నిలుపుదలవల్లనే ఎవరు కారకులనే అంశంపై సమాధానం చెప్పడానికి కిసింగర్ నిరాకరించి, సోవియట్ యూనియన్‌లో సంభవించబోయే అభివృద్ధికి పార్లమెంటు ఎలా సహకరించాలనే అంశంపై ప్రభుత్వం పెంచనే సంప్రదింపులు ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

సమ్మె విరమిస్తే డాక్టర్ల డిమాండ్లు ఆమోదం

పాట్నా, జనవరి 17

డాక్టర్లు సమ్మెను ఎరమించుకొనే పక్షంలో సహేతుకమైన వారి డిమాండ్లను ప్రభుత్వం అమోదించగలదని బీహార్ ప్రభుత్వం ప్రకటించింది.

3 వేల మంది ప్రభుత్వ డాక్టర్లు నేటికి 15 రోజులుగా చేస్తున్న సమ్మెవలన ఉత్పన్నమైన పరిస్థితిని గురించి నేడుజరిగిన మంత్రివర్గ సమావేశం సమీక్షించింది.

అనుపత్రుల్లో అత్యవసర కేసులు చూడటానికై 100 మంది రిటైర్డ్ సైనిక డాక్టరను రిక్రూట్ చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పటికే 300 మంది రిటైర్డు సైనిక డాక్టర్లు బిహార్ రక్షణ మంత్రిత్వశాఖనుండి బీహార్ ప్రభుత్వానికి అందించి వున్నారు.

ప్రపంచ హిందీ మహాసభల సందర్భంగా భారత ప్రభుత్వం విడుదలచేసిన 25 పైసల తపాలా బిళ్ళ

ఈ సంవత్సరంలో ఫోర్డ్ భారత్ పర్యటన

వాషింగటన్, జనవరి 17

అమెరికా అధ్యక్షులు ఫోర్డు ఈ సంవత్సరంలో భారత్ పర్యటన జరపనున్నారని, పర్యటన తేదీ విషయమై ఇక్కడి భారత రాయబారి కౌల్‌తో చర్చించడం జరిగిందని ఏజెంటు శాఖ అధికారులు నిన్న యిక్కడ వెల్లడించారు.

ఉభయులూ అనుకూలమైన తేదీ ఇంకా నిర్ణయించబడలేదన్నారు.

పెరుగుతున్న ద్రవ్యోల్బణం

వాషింగ్టన్, జనవరి 17

1974 మొదటి మూడు మాసాల్లో అమెరికాలో ద్రవ్యోల్బణం 13.7 శాతానికి చేరుకుంది.

గత 14 సంవత్సరాల్లో ఆ దేశం జాతీయ ఉత్పత్తి 9 శాతం పడిపోయింది.

పేరాలలో అగ్నిప్రమాదం

చీరాల, జనవరి 17

చీరాల జాలూకా పేరాల పెద్దరథంవద్ద ఈనెల 15 న చేనేత కార్మికుల యిళ్ళు 14 అగ్నికి ఆహారమయ్యాయి.

సుమారు రు. 20 వేల నష్టం వాటిల్లింది. ప్రమాదకారణం తెలియదు.

గుజరాత్ పర్యటనకు జె. పి. రాక

అహమ్మదాబాదు, జనవరి 17

గుజరాత్‌లో నాలుగు రోజుల పర్యటనకై శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుండి విమానంలో యిక్కడికి వచ్చారు.

సర్వోదయ కార్యకర్తలు శ్రీయుతులు నారాయణ్ దేశాయ్, సమూహభాయ్ సంఘ్వీ, ఉమాశంకర్ జోషీ ఎం.పి., పి. జి. మావలంకర్ ఎం. ఏ. ఎమ్మెల్యే నాయకులు, సింధీ కేటు, జనసంఘ్ బి యల్. డి ప్రతినిధులు స్వాగతం యిచ్చారు.

బిటన్ విదేశీ వాణిజ్యంలో లోటు

లండన్, జనవరి 17

బ్రిటన్ విదేశీ వాణిజ్యంలో 1974 లో 1200 కోట్ల డాలర్లు పైగా లోటు ఏర్పడింది. దిగుమతి చేసుకున్న నూనె ధరలు అధికంగావున్న దృష్ట్యా, విదేశీ వాణిజ్యంలో నార్డికాలు మూడవంతులు కొరత ఏర్పడింది.

అదే సమయంలో నూనెతో సంబంధం లేని యితర వాణిజ్యంలో కూడా లోటు 325.22 కోట్ల డాలర్లు నుండి 1973 లో 477.66 కోట్ల డాలర్లకు పెరిగినట్లు, సాధారణ బ్రిటన్ విదేశీ వాణిజ్యం ఆ రోజు కార్యాలు క్షీణిస్తున్నట్లు వాణిజ్య, పారిశ్రామిక శాఖ తెలిపింది.

ప్రభుత్వ జీపుస్వాధీనం

బజార్, జనవరి 17

గత సోమవారం ఉన్నట్టి పోలీసు అధికార్ల హత్య సందర్భంగా మిలిటెంట్ ద్రోహులు ఉపయోగించిన ప్రభుత్వ జీపును నేడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇక్కడికి 11 కిలో మీటర్ల దూరంలో దానిని స్వాధీనం చేసుకున్నారు.

టైర్ రీట్రేడింగ్ షాపు అగ్నిప్రమాదంపై నివేదిక

రాష్ట్రప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, జనవరి 17

ఆర్. టి. సి. టైర్ రీట్రేడింగ్ షాపులో అగ్నిప్రమాదం, టైర్ గల్లంతులపై విచారణపై శాసనసభ్యుల వివేదికను పరిశీలించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ఆర్.టి.సి.ని కోరింది.

అగ్నిప్రమాదం, టైర్ గల్లంతులపై పూర్తి విచారణ ప్రస్తుతం జరుగుతున్నదని రవాణాశాఖమంత్రి శ్రీ హెచ్. కాశీరావు నేడిక్కడ తెలిపారు. తుది నివేదిక అందేలోగా శాసనసభ్యుల నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అన్నారు.

పెద్దమంత్రులు టైర్ల మాయంపై ఆధ్యాయిన వ్యక్తులను క్షణంలో జరుగుతుందని తెలిపారు. రీట్రేడింగ్ షాపునుండి బాదాపు 3 వేల టైర్లు మాయమయినట్లు వెల్లడైంది.

ఇనవరి 13 తేదీన రీట్రేడింగ్ షాపులో అగ్నిప్రమాదం సంభవించి దు 5 లక్షల విలువ గల ఆస్తి నష్టం సంభవించింది.

అగ్ని ప్రమాదంపై సి. ఐ. డి శాఖ విచారణ జరుపుకున్నది. టైర్ల గల్లంతులపై డిపార్టుమెంటల్ విచారణ జరుపుకున్నది. వివిధ డిపోల్లో నుండి 30 వేల టైర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ టైర్లను అక్రమ పద్ధతుల్లో కొనుగోలు చేశారో లేదో మామూలుగా జరిగే వేలంపాటలో కొన్నారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

జనవరి 27 న అసెంబ్లీ సమావేశం

ఫిబ్రవరి 15 న బడ్జెట్

హైదరాబాద్, జనవరి 17

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం జనవరి 27 వ తేదీన ప్రారంభమవుతుంది. ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తారు.

వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి శ్రీరంగారెడ్డి ఫిబ్రవరి 17 న ప్రవేశపెడతారు. ఇటీవల కాలంలో జారీచేసిన ఆర్డినెన్సుల స్థానే ఐదు బిల్లులను జనవరి 27 ఫిబ్రవరి 3 తేదీల మధ్య ప్రవేశపెడతారు.

భారత్, టాంజానీయా జాయింట్ కమిషన్

న్యూఢిల్లీ, జనవరి 17

భారత్-టాంజానియాల మధ్య ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలకు సంబంధించి మంత్రిత్వ స్థాయిలో జాయింట్ కమిషన్ ఏర్పాటుపై భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, టాంజానియా కార్మిక మంత్రి జి. మాపువుండాలు ధృవీకరణ ఎత్తాలను మార్చిడి చేసుకున్నారు.

టాంజానియ ప్రధాన మంత్రి క్వేటా విన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జరిపిన చర్చల సందర్భంగా జాయింట్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

శరణార్థులకు ప్రాంతాల్లోని వ్యవసాయ క్షేత్రాలపై దురాక్రమణలు సంబంధించి కోడుకో వున్న వివాదాలను పరిష్కరించేందుకు తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా నేడు అర్జీ నెన్సు జారీచేశారు.

దొంగనోట్ల ముఠా పట్టివేత

—ఇల్లెందులో

బుమ్మం, జనవరి 16

బుమ్మంజిల్లా, ఇల్లెందు పట్టణంలో యీ నెల 12 వ. తేదీనాడు ఒక దొంగనోట్ల ముఠా పట్టుబడింది వారివద్ద రు. 10 లక్షల విలువగల నోట్లు తయారుచేసే వాగితాలు పట్టుబడినట్లుగాను, ఈ ముఠాలో ఇద్దరు కొంతమంది వ్యక్తులు పరారైనట్లుగాను, ఇవ్వడ రూపాయల ముద్రించే అచ్చు యంత్రం వున్నదనికూడా వినికిడిగా వుంది.

బుమ్మంజిల్లా ఇల్లెందు పట్టణానికి యీ నెల 12 వ తేదీనాడు ఏ. పి. డి. నెం. 1233 కలిగిన ఒక నల్లటి అంబాసిడర్ కారు వచ్చింది. దాంలో ముగ్గురు వ్యక్తులు అతి బరువైన తెల్లటి దుస్తులతో దిగి వారి వెంట తెచ్చిన సూట్ కేసులను జాగ్రత్త సమ్మర్దంలేని ప్రైవేట్ బస్సుస్టాండువద్దవున్న ఒక కిరాణా దుకాణంలోపెట్టి దానికి సమీపంలోవున్న బ్రాందీ షాపులోకివెళ్ళి మందు సేవించారు. ఈ విషయాన్నంతా కళ్ళారా చూచిన ఒక పోలీసు కానిస్టేబుల్‌కు వారి ప్రవర్తనను అనుమానించి యీ విషయం పోలీసు అధికార్లకు తెలియచెప్పగా అధికార్లు వెళ్ళి యీ అనధికార వ్యక్తులు దాచి వుంచిన సూట్ కేసులను పట్టుకొని విప్పి చూడగా వంద రూపాయల కట్టలు అవే కంగా బయటపడ్డాయి. పైన కొన్ని అసలు నోట్లు వుండగా లోపల అన్నీ తెల్ల కాగితాలు (నోట్లు తయారుచేసేవి) వున్నాయి. కాబట్టి వీరే యీ వ్యక్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

21 మంది ఇజ్రాయిల్ సైనికుల మృతి

టెల్‌అవీవ్, జనవరి 16

అగ్నేయ లెబనాన్‌లో కెఫార్‌గాడా సమీపంలో జరిగిన పోరాటంలో 21 మంది ఇజ్రాయిల్ సైనికులు, నలుగురు పాలస్తీనా గెరిల్లాలు మరణించినట్లు నేటి రాత్రి యిక్కడ పత్రుల చెయ్యబడిన సైనిక ప్రకటనలో తెలియచేయబడింది.

తమ సైనికులు 15 మంది ఇజ్రాయిల్ సైనికుల్ని తుడిచిపెట్టగా, 10 మంది ఫెడయీన్లకు గాయాలు మాత్రం తగిలాయని పాలస్తీనా ప్రకటనల సంస్థ ఒక ప్రకటన చేసింది.

గత శనివారం నుండి ఇజ్రాయిల్ సరిహద్దుల వద్ద దాటివచ్చి, కార్‌పొరా గ్రామంపై ఫిరంగి దాడులు జరుపుతోంది. ఆ గ్రామం అల్‌మన్ ప్రాంతంలో మౌంట్ హెర్మన్‌వద్ద వుంది. ఈ గ్రామాన్ని గెరిల్లాలు తమ స్థావరంగా ఏర్పరచుకొని, గలిలీ ప్రాంతంపై దాడులు జరుపుతున్నారని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది.

3,031 మంది కార్మికులు యూనియన్‌లో చేరిక

విశాఖ హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ భద్రం ప్రకటన

విశాఖపట్నం, జనవరి 17

విశాఖపట్నం రేవు డాక్ లేబరులోడ్డోని మొత్తం 3500 మంది కార్మికులలో, 1,151 మంది స్టీవిడోర్ కార్మికులు, 917 మంది బాగన్ అన్‌లోడింగ్ కార్మికులు, ఇతర వెస్టర్లకు చెందిన 803 మంది కార్మికులు, 160 మంది సిబ్బందితోసహా మొత్తం 3,031 మంది కార్మికులు 1975 వ సంవత్సరానికి జనవరి 9, 10 తేదీలలో తమ కాల్ స్టాండ్సు వద్దనే యూనియన్ సభ్యత్వాన్ని చెల్లించినట్లు" విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్సు యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ ఎం. పి. భద్రం యీ నెల 13 వ తేదీన చేసిన ప్రకటనలో తెలియచేశారు.

ఆ ప్రకటనలో మరికొన్ని అంశాలు తెలియజేశారు "పై తేదీలలో శ్రీ పి యం. నాయుడుకు చెందిన దాదు కలాసీల యూనియన్‌కు ప్రాతిపదికం వహించే డాక్ లేబర్ బోర్డులోని నాలుగు సీట్లు మా యూనియన్‌కు కేటాయించబడిన దృష్ట్యా, ఏవో తప్పుడు వదంతులతో శ్రీ నాయుడు బోర్డులోకి తిరిగి రావాలని ప్రయత్నిస్తున్నారు. డాక్ లేబర్ బోర్డులో కార్మికుల పక్షాన సీటులోకి రావాలనే కాంక్షతో, శ్రీ నాయుడు అటువంటి అసత్య ప్రకటనలను పూనుకున్నారు.

హార్బర్ అండ్ పోర్టు వర్కర్సు యూనియన్‌కు సభ్యత్వ రుసుం చెల్లిస్తే కాల్ స్టాండ్‌లోని కార్మికులు జరుగుతుందని నాయుడు, అతడి మిత్రులు కలిగించిన భయాందోళనతో భయపడిన కొద్ది మంది కార్మికులు, డాక్ లేబర్ బోర్డు నిర్వాహకులు, వాణిజ్యవర్గ సంస్థ, అందులోని కొందరు అధికార్లు పాక్షిక వైఖరి అవలంబించి, సభ్యత్వం చెల్లించడంద్వారా విధ్వంసకర పరిణామం దుర్దృష్టకరం. ఇంతజరిగినప్పటికీ, ఈనెల మొదటి వారంలో నాయుడు మరికొంత మంది కార్మికులను కత్తితో పొడిచినా, వలుపాడు దాడులు జరిపినా, యూనియన్ నాయకత్వంపై దుష్ప్రచారంచేస్తూ మమాదడజను కరపత్రాలు వేసినప్పటికీ, అత్యధిక సంఖ్య కార్మికులు ఎటువంటి భాతరు చేయకుండా కాల్‌స్టాండువద్దనే ధైర్యంతో యూనియన్ సభ్యత్వం చెల్లించినందుకు, వారిని ఎంతగానో ప్రశంసించవలసి వుంది.

"మా యూనియన్ బలాన్ని నూతనపద్ధతులలో పైపద్ధతులలో అణచివేసే దాన్ని అణచివేయడానికి మా యూనియన్ సిద్ధంగా వుంది. ఈ సవాలును శ్రీ నాయుడు అంగీకరిస్తారా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను."

తరంగా, డాక్ కార్మికులను ప్రాతిపదికగా వహించే డాక్ లేబర్ బోర్డులోని నాలుగు సీట్లు మా యూనియన్‌కు కేటాయించబడిన దృష్ట్యా, ఏవో తప్పుడు వదంతులతో శ్రీ నాయుడు బోర్డులోకి తిరిగి రావాలని ప్రయత్నిస్తున్నారు. డాక్ లేబర్ బోర్డులో కార్మికుల పక్షాన సీటులోకి రావాలనే కాంక్షతో, శ్రీ నాయుడు అటువంటి అసత్య ప్రకటనలను పూనుకున్నారు.

హార్బర్ అండ్ పోర్టు వర్కర్సు యూనియన్‌కు సభ్యత్వ రుసుం చెల్లిస్తే కాల్ స్టాండ్‌లోని కార్మికులు జరుగుతుందని నాయుడు, అతడి మిత్రులు కలిగించిన భయాందోళనతో భయపడిన కొద్ది మంది కార్మికులు, డాక్ లేబర్ బోర్డు నిర్వాహకులు, వాణిజ్యవర్గ సంస్థ, అందులోని కొందరు అధికార్లు పాక్షిక వైఖరి అవలంబించి, సభ్యత్వం చెల్లించడంద్వారా విధ్వంసకర పరిణామం దుర్దృష్టకరం. ఇంతజరిగినప్పటికీ, ఈనెల మొదటి వారంలో నాయుడు మరికొంత మంది కార్మికులను కత్తితో పొడిచినా, వలుపాడు దాడులు జరిపినా, యూనియన్ నాయకత్వంపై దుష్ప్రచారంచేస్తూ మమాదడజను కరపత్రాలు వేసినప్పటికీ, అత్యధిక సంఖ్య కార్మికులు ఎటువంటి భాతరు చేయకుండా కాల్‌స్టాండువద్దనే ధైర్యంతో యూనియన్ సభ్యత్వం చెల్లించినందుకు, వారిని ఎంతగానో ప్రశంసించవలసి వుంది.

"మా యూనియన్ బలాన్ని నూతనపద్ధతులలో పైపద్ధతులలో అణచివేసే దాన్ని అణచివేయడానికి మా యూనియన్ సిద్ధంగా వుంది. ఈ సవాలును శ్రీ నాయుడు అంగీకరిస్తారా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను."

వివిధ రేవుల్లో రెండవరోజు పరిస్థితి

బొంబాయి, జనవరి 17

రేవు కార్మికుల విరవధిక సమ్మె నేడు రెండవరోజుకు చేరుకుంది. రేవు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయాయి. బొంబాయిలోని 40 వేలబోర్డు, డాక్ కార్మికులు నేడు సమ్మె కొనసాగిస్తున్నారు.

సమ్మె సంపూర్ణంగా కొనసాగుతున్నదని బొంబాయి పోర్టుట్రస్టు అధికారులు ప్రకటించారు.

వరదీప్, కొచ్చిన్‌లలో

వరదీప్ రేవులో సమ్మె కొనసాగుతున్నది. కార్మికుల హాజరు సంబంధ వివరాలు తెలియ రావడంలేదని పోర్టుట్రస్టు అధికార్లు అన్నారు.

కొచ్చిన్ రేవులో సమ్మె కొనసాగుతోంది.

కొచ్చిన్ తురముఖకొబిలార్ యూనియన్ (సి. ఐ. టి. యు) సంయుక్త కార్యదర్శి శ్రీ ఇబ్రహీం పేదిక్కడ విలేకరులతో మాట్లాడుతూ రక్షణ నిబంధనల అమలును ప్రభుత్వం తీసుకొన్న అనిపేక్ష చర్యగా ఖండించారు.

తమ డిమాండ్ల సాధన నిమిత్తం కార్మికులు సమ్మె కొనసాగించి తీరుతారని హెచ్చరించారు.

పనాజీలో

గోవా రాజధాని పనాజీ రేవులో కార్మిక సమ్మె మరింతగా వనులు స్తంభించిపోయాయి.

కలకత్తాలో

కలకత్తా రేవులో రెండవ రోజూ సమ్మె సంపూర్ణంగా ప్రశాంతంగా కొనసాగుతోంది. రేవులో లోడింగ్, అన్‌లోడింగ్ కార్యక్రమాలన్నీ స్తంభించిపోయాయి.

సమ్మె జయప్రదంగా కొనసాగుతున్నదని రేవు కార్మిక నాయకుడు శ్రీ మకన్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

సౌమనస్య వైఖరికి విరుద్ధమైన చట్టాలు

అమెరికాతో వాణిజ్యం తిరస్కరణపై సోవియట్ వివరణ

మాస్కో, జనవరి 17

వాణిజ్యం, రుణాలపై అమెరికా పార్లమెంటు ఆమోదించిన కొత్తచట్టాలు, సామరస్య వైఖరికి పూర్తి విరుద్ధంగావున్నాయని సోవియట్ యూనియన్ పట్ల అమెరికా అనుకూల దేశాలపట్ల అనుసరించవలసిన వైఖరికి అది పూర్తి విరుద్ధమైనవని. 1972 సంవత్సరం వాణిజ్య ఒప్పందాన్ని తిరస్కరించే విషయంలో కాను అనుసరిస్తున్న వైఖరిని సోవియట్ యూనియన్ నిన్న విమర్శించింది.

సోవియట్ యూనియన్‌పట్ల అత్యంత అనుకూల దేశాలపట్ల అనుసరించే వైఖరి అవలంబిస్తానని 1972 ఒప్పందంలో అమెరికా నిర్ద్వంద్వంగా తెలియజేయడం జరిగిందని, కాని కొత్తగా ఆమోదించిన చట్టాలు అందుకు పూర్తి విరుద్ధంగా వున్నాయని వోవా నీ వార్తా సంస్థ ఒక రాజకీయ వ్యాఖ్యలో స్పష్టంచేసింది.

కిసింగర్ ప్రకటన

అమెరికాతో వాణిజ్యాన్ని సోవియట్ యూనియను నిరాకరించడంవల్ల సౌమనస్య విధానం కొంత దెబ్బతిందని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ నేడు తెలియజేశారు.

వచ్చే వారం అమెరికాకు సోవియట్ యూనియన్ సంబంధాలపై అమెరికా ఉన్నతాధికారులు సమీక్ష చెయ్యడానికి సిద్ధంగా వున్నట్లు కూడా తెలిపారు.

వచ్చే వారం పెంపు మీద రాయబారి అనటోలిన్ డోబ్రినిన్ స్వదేశం వెళ్లనున్నట్లు సోవియట్ రాయబార కార్యాలయం తెలిపింది. సోవియట్ యూనియన్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి దెబ్బ తగిలిన దృష్ట్యా, సోవియట్ యూనియన్ విదేశాంగ విధానంపై జరిపే పరిశీలనలో పాల్గొనవలసిందిగా డాబ్రినిన్‌ను సోవియట్ యూనియన్ వెనక్కు పిలిపించింది అ మెరికా అధికారులు తెలుపుతున్నారు.

అమెరికాతో వాణిజ్యాన్ని సోవియట్ యూనియన్ నిరాకరించడంవల్ల సౌమనస్య విధానానికి దెబ్బతగిలిందని నేటి రాత్రి డాక్టర్ కిసింగర్ యిచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూలో తెలిపారు.

సోవియట్ యూనియన్‌నుండి యూదులు స్వేచ్ఛగా వలస వెళ్ళేందుకు అనుమతించవలసిందిగా అమెరికా కోరుతున్నందున, సోవియట్ యూనియన్ అమెరికాతో వాణిజ్యాన్నితిరస్కరించిందని కిసింగర్ అన్నారు.

వాణిజ్య ఒప్పందం నిలుపుదలవల్లనే ఎవరు కారకులనే అంశంపై సమాధానం చెప్పడానికి కిసింగర్ నిరాకరించి, సోవియట్ యూనియన్‌లో సంభవించబోయే అభివృద్ధికి పార్లమెంటు ఎలా సహకరించాలనే అంశంపై ప్రభుత్వం పెంచనే సంప్రదింపులు ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

సమ్మె విరమించాలి

కొచ్చిన్ రేవులో సమ్మె కొనసాగుతోంది.

కొచ్చిన్ తురముఖకొబిలార్ యూనియన్ (సి. ఐ. టి. యు) సంయుక్త కార్యదర్శి శ్రీ ఇబ్రహీం పేదిక్కడ విలేకరులతో మాట్లాడుతూ రక్షణ నిబంధనల అమలును ప్రభుత్వం తీసుకొన్న అనిపేక్ష చర్యగా ఖండించారు.

తమ డిమాండ్ల సాధన నిమిత్తం కార్మికులు సమ్మె కొనసాగించి తీరుతారని హెచ్చరించారు.

ప్రభుత్వపింఛణీ పథకం నిర్వహణ

ఆహారసంస్థ అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 17

పరిశ్రమల్ల, కొరవరహాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన ప్రభుత్వ పింఛణీ పథకం క్రింద విత్తశీలితానవర వస్తువుల ఎంపికతో నిర్వహించడానికి భారత ఆహార సంస్థ ప్రధాన ఏజంటుగా పని చేయడానికి అంగీకారం తెలిపింది.

భారత ఆహారసంస్థ 10 వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్. ఎస్. చోప్రా నేడు యిక్కడ వత్రికా గోష్ఠిలో పై విషయాన్ని తెలియచేశారు.

ఆహార సంస్థలాంటి క్రమబద్ధమైనసంస్థ యీ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించగలదని, యీ పథకం అమలును ప్రభుత్వం మరొక సంస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరంలేదని అన్నారు.

ఈ విషయమై ప్రభుత్వ సమాధానం కొరకు ఎదురు చూస్తున్నట్లు ఆయన అన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ
విశాలాంధ్ర ప్రత్యేక సంచిక
జనవరి 26 వ తేదీన వెలువడుతుంది

1964 లో విజయవాడలో జరిగిన 6 వ పార్టీ మహాసభ జరాయకు నెడు తిరిగి ఇదే విజయవాడలో జరుగనున్న 10 వ మహాసభ వరక

విశాలాంధ్ర

1975 జనవరి 18 శనివారం

రేవు కార్మికుల కోర్కెలు: ప్రభుత్వ అనుచిత వైఖరి

దేశంలోని ప్రధాన రేవు కేంద్రాల్లో బుధవారం రాత్రి నుండి రెండు లక్షలమంది కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. తాత్కాలిక పరిహారం మొత్తం విషయంలోనూ, అది అమలుకువచ్చే తేదీ విషయంలోనూ ప్రభుత్వం, కార్మిక సంఘాల ప్రతినిధులమధ్య జరిగిన సంప్రదింపులు విఫలం కావడంతో ప్రత్యామ్నాయం లేక ఈ ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోక తప్పలేదని కార్మిక నాయకులు ప్రకటించారు. ఈ సమ్మె ఏ. యన్. టి. యు సితో సహా వివిధ కేంద్ర ట్రేడ్ యూనియన్లకు అనుబంధించబడ్డ రేవు కార్మిక సంఘాల నాయకత్వాన సమైక్యంగా నిర్వహించబడుతోంది.

1964 లో రేవు కార్మికులకు సంబంధించి వేతనసంఘం చేసిన సిఫారసులు గడువు 1973 డిసెంబరు 31 తో ముగిసింది. తిరిగి వేతనాల పునర్వ్యవస్థీకరణకై రేవు కార్మికుల కోర్కెను ప్రభుత్వంకూడా సూత్రప్రాయంగా నిరాకరించలేదు. అందుకై ఒక సంఘాన్నికూడా నియమించడం జరిగింది. ఈ వేతనాల పునర్వ్యవస్థీకరణ 1974 జనవరి 1 నుండి అమలు జరగాలని కార్మికులు కోరుతున్నదాంట్లో ఆక్షేపింపతగిందిగాని, అభ్యంతరకరమైందికానేదీ లేదు. కార్మికులు కోరుతున్నట్లు తాత్కాలిక పరిహారంక్రింద నెలకు రు. 50 లు కాకపోయినా అందులో సగం 1974 సంవత్సరానికి యివ్వడం చెల్లిస్తామని, 1975కి నెలకు రు. 50లు యిస్తామని ప్రభుత్వం అంగీకరించడమే కార్మికుల కోర్కెలోని సామంజస్యాన్ని వెల్లడిస్తుంది.

ఇక రేవుకార్మికుల వేతనాలు, ఇతర ప్రభుత్వరంగ సంస్థల వేతన వ్యవస్థతో పోల్చినపుడు తక్కువేనన్న వాస్తవం ప్రభుత్వంకూడా నిరాకరించలేకపోయింది. 1969 నుండి యితర ప్రభుత్వరంగ సంస్థలలోని కార్మికుల వేతనాలు దాదాపు రెండింతలు పెరిగినపుడు అదే న్యాయాన్ని రేవు కార్మికులకు నిరాకరించడం ఏ విధంగా సమర్థనీయం? అందువల్ల పరిహారం మొత్తం విషయమై ప్రభుత్వ వైఖరి అనుచితమన్నది స్పష్టం.

న్యాయమూ, సహేతుకమైన రేవుకార్మికులకోర్కెలపట్ల సానుభూతితో వ్యవహరించే పద్ధతికి మారుగా వారి కోర్కెల శాసమోదాన్ని ఆర్థిక వ్యవస్థపై అధిక భారం పడుతుందని ప్రభుత్వం పరిహాటియైన పాతవాదనలనే పునశ్చరణ చేయడం, అంతకన్నా దారుణంగా భారత రక్షణ నిబంధనల క్రింద సమ్మెను నిషేధిస్తూ ప్రకటించడం పూర్తిగా అసమర్థనీయం. తమ కోర్కెల పరిష్కారానికి పారిశ్రామిక వివాదాలచట్టం పరిధిలోవున్న అవకాశాలన్నీ ప్రభుత్వ వైఖరివల్ల మూలంగా నిష్ప్రయోజనకరం అయిన తర్వాతే ఆ చట్టంలో నిర్దేశించబడిన ప్రత్యక్ష కార్యాచరణ మార్గాన్ని కార్మికులు చేబట్టిన విషయం గమనార్హం. ఇప్పుడు భారత రక్షణ నిబంధనలను యిందుకు దుర్వినియోగపరచడం ద్వారా ప్రభుత్వమే ఏకపక్షంగా వారి శాసుకి వివాద పరిష్కారానికి అందుకు భిన్నమైన మార్గాలను అనుసరిస్తోందనేది వెల్లడి అవుతోంది. ఈ వైఖరివల్ల సమస్య మరింత జటిలమవుతుందేకాని పరిస్థితి చక్కబడదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈవాస్తవాన్ని గ్రహించి రేవు కార్మికుల కోర్కెల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. తమ కోర్కెల సాధనకై సమైక్యంగా ఆందోళన చేస్తున్న రేవుకార్మికులకివే మా అభినందనలు.

శాంతి మండలంగా హిందూ మహాసముద్రం

సోవియట్, ఆస్ట్రేలియాల తోడ్పాటు

మాస్కో, జనవరి 16

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలన్న ప్రతిపాదనను సోవియట్ ఆస్ట్రేలియాలు సమర్థించాయి.

ఆస్ట్రేలియా ప్రధాని గఫ్ విట్లాం మాస్కోలో పర్యటన ముగింపు సందర్భంగా విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో పై విషయం వెల్లడించారు.

ఆ ప్రతిపాదన అమలుకు సాధించేందుకు అవసరమైన కృషి జరపడానికి ఉభయ దేశాలు పూర్తిగా సన్నద్ధంగా వున్నాయని సంయుక్త ప్రకటనలో స్పష్టీకరించారు.

అనీయాలో ఉద్రిక్తతా సడలింపును మరింత విస్తరించేందుకు రెండు దేశాలు కృతనిశ్చయంతోవున్నాయని తెలిపారు.

యూరప్ భద్రతా సదస్సుకు సన్నాహాలు పైనంతత్వరలో నిర్ణయాలుచేయాలని కోరారు.

ఆస్ట్రేలియా ప్రధాని సోవియట్ యూనియన్‌లో అందుకోలేనిపనులు నిర్వహించారు. అయన సోవియట్ ప్రధాని కోసిగిన్‌తోనూ, అధ్యక్షుడు పోడ్గోర్నీతోనూ చర్చించారు

తమ దేశంలో పర్యటించవలసిందిగా ఆస్ట్రేలియా ప్రధాని చేసిన విజ్ఞప్తిని సోవియట్ ప్రధాని అంగీకరించారు

అమృతరాజ్ సోదరుల విజయం

డెవిస్‌కప్ డబుల్స్‌లో

రోమ్, జనవరి 16

టెన్నిస్ డబుల్స్ విభాగంలో భారత ఆటగాళ్ళు అమృతరాజ్ సోదరులు ఇటలీ ఆటగాళ్ళ జంటపై 13-11, 6-4, 4-6 6-4 సెట్లతో విజయించారు.

మొదటి రెండు సెట్లలో మ్యాచ్‌లోనే ఆటగాళ్లు గెలిచారు.

తుది దశలో కాశ్మీర్ చర్చలు

న్యూఢిల్లి, జనవరి 16

కాశ్మీర్ భవితవ్యంపై చర్చలు "తుది దశలో ఉన్నాయని పైపైన చెప్పి నాయకులు మిర్జా అఫ్జల్‌బేగ్ నేడిక్కడ చెప్పారు

* * *

హైదరాబాద్ : 1975-76 ఆంధ్రప్రదేశ్ ప్రణాళికపై ప్రణాళిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈనెల 23 న మంత్రివర్గ స్థాయి చర్చలు జరుగుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ నెంగళరావు, ఆర్థిక మంత్రి శ్రీ పి. జంగారెడ్డి చర్చల్లో పాల్గొంటారు

* * *

న్యూఢిల్లి : భారత-బంగ్లా అధికార ప్రతినిధివర్గాలు నేడిక్కడ వాణిజ్యం, రూపాయి సమస్యల సరిహద్దుల నిర్ణయం తదితర అంశాలపై "ప్రయోజనకరమైన" చర్చలు జరిపాయి.

* * *

తిరువనంతపురం సంయుక్త సంఘటన కాంగ్రెస్‌కా సంధాన కమిటీ భాగస్వాములైన పార్టీల నేతలతో ఏవిధ సమస్యలపైన రాష్ట్ర రాజకీయ పరిస్థితి పైన కమిటీ నేడు చర్చలు జరిపింది. తిరిగి 24 న తేదీన చర్చలతోపాటు సమావేశం జరుగుతుంది

* * *

విజయనగరం జిల్లాలో ఆర్. టి. సి. బస్సు నేటి సాయంత్రం ఒక గుంటలో పడిగా 14 మంది మరణించారు.

* * *

అహ్మదాబాద్: రు. 28 లక్షల విలువ గల దొంగ పడుతున్న రెండు అరబ్ బోట్లను మంగళవారం కొందాయి వద్ద సముద్రంలో పట్టుకున్నారు.

* * *

మద్రాసు: భారత్, వెస్టుఇండీస్ క్రికెట్ జట్టు అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు దండలు, శాలువతో సత్కరించారు.

ప్రభుత్వ బాధ్యతా రహితవైఖరి

ఎ.ఐ.టి.యు.సి. విమర్శ

న్యూఢిల్లి, జనవరి 16

దేశ వ్యాపిత రేవు కార్మికుల సమ్మెకు, కార్మిక నాయకులతో చర్చలు విఫలం కావడానికి కేంద్ర ప్రభుత్వ బాధ్యతా రహిత వైఖరే కారణమని ఎ.ఐ.టి.యు.సి. నేడు విమర్శించింది.

కార్మికుల న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించే నిమిత్తం వెంటనే చర్చలు ప్రారంభించవలసిందిగా పత్రికా ప్రకటనలో ఎ. ఐ. టి. యు. సి. డిమాండ్ చేసింది.

డిమాండ్ల సాధనకై పోరాడుతున్న రేవు కార్మికులకు సానుభూతిని, సంఘీభావాన్ని ప్రకటించింది.

రైతులపై అకమ లారీ చార్జి

మాచెర్ల, జనవరి 16

వల్లూరు తాలూకా వేమవరం, తిన్నాయపాలెం రైతులు రెండు రోజుల నుండి వర్షిష్ఠపై రసాయనిక ఎరువులను సరఫరా చేయవలసిందిగా స్థానిక డీలరు అయిన రాచమడుగు వెంకటేశ్వర్లు కంపెనీ, దేవరశెట్టి వెంకటేశ్వర్లు కంపెనీలను కోరుతున్నారు.

అయితే డీలరు కంట్రోలు రేటుకు రసాయనిక ఎరువులను సరఫరా చేయుటానికి తిరస్కరించడమేకాక, బస్తా ఒకటికి అదనంగా రు. 8 లు చెల్లించినట్లయితే ఎరువులను సరఫరా చేస్తామని అన్నారు. అయితే అదనంగా డబ్బు చెల్లించటానికి రైతులు నిరాకరించారు.

ఈ సందర్భంగా తిన్నాయపాలెం బాస్వాయి శ్రీ బండ్లా కోటేశ్వరరావు అను రైతును రాచమడుగు వెంకటేశ్వర్లు కంపెనివారు తీవ్రంగా కొట్టి బయటికి గెంటివేశారు.

ఈ అన్యాయాన్ని గురించి రైతులు ప్రశ్నిస్తుండగా, ఇంతలో పోలీసులువచ్చి రైతులపై నిర్దక్షిణ్య రహితంగా లాఠీచార్జి జరిపారు. ఈ పరిణామాలతో రైతులు తీవ్ర ఆందోళన చెందుకున్నారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ పిదెళ్ళ కోటేశ్వరరావు పోలీసు లాఠీచార్జిని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుని కంట్రోలు ధరకు రైతులకు ఎరువులను యిప్పించడంద్వారా వారికి న్యాయం చేకూర్చాలని కోరారు.

బొంబాయి వద్ద నౌకలో దొంగ వస్తువుల స్వాధీనం

బొంబాయి, జనవరి 17

బొంబాయి రేవులో నూరంగా విలువగల ఒక అరబ్ నౌకనుంచి విస్తృత కస్టమ్స్ అధికారులు రు 12 లక్షల విలువచేసే దొంగ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు

భారత సోవియట్ మైత్రీ సంఘం జోక్యం చేసుకుని, అనుకోకుండా కస్టమ్స్ అధికారులు అప్రమత్తంగా వుండాలని కోరింది.

ఆ నౌకలోని ఇరాన్ పిల్లలపై అరెస్టు చేశారు

బొంబాయి నేవీ కార్మికులు సమ్మెచేస్తున్నందున నిష్పక్షపాతులైన అధికారులే దొంగ వస్తువులను కనుగొన్నారని తెలిసింది

హిందూమహాసముద్రంలో శాంతిక సమైక్య కృషి

భారత్, టాంజానియా వెల్లడి

దార్సా, జనవరి 16

హిందూ మహాసముద్రంలో శాంతి స్థాపనకూ, అభివృద్ధికూ అండగా వలసవాద, సామ్రాజ్యవాదుల ఆధిపత్యాలను నిర్మూలించేందుకూ సమైక్యంగా కృషి చేయాలని భారత్, టాంజానియాలు నేడు ప్రకటించాయి

అనంతరం రాత్రి రహస్యకూటమి గురించి వార్తా చేసిన విందులో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రసంగించారు. ఆఫ్రికా అండమంతటి నుండి వలసవాద పాలనను తుడిచిపెట్టేందుకు ఆఫ్రికా ప్రజలను భారత్ సర్వదా బలపరుస్తుందన్నారు. ఆఫ్రికాలో నూతన పరిణామాలు సందర్భంగా టాంజానియా కీలక పాత్రకూ ప్రతిభావంతుడైన అధ్యక్షుడు జె. కే. నేరేరే ఆఫ్రికా ఐక్యతకు పాటుపడి ఉంటున్నారు.

రాష్ట్రస్థాయి కమిటీలకు జె. పి. సమ్మాహం

న్యూఢిల్లి, జనవరి 16

బీహార్ ఉద్యమానికి తోడ్పాటునై రాష్ట్ర స్థాయి కమిటీలను సత్వరం ఏర్పాటు చేయాలని జయప్రకాశ్ సమక్షంలో నేడిక్కడ జరిగిన కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు నిర్ణయించాయి.

మార్చి 6 న తేదీన పార్లమెంటు ముందు ప్రదర్శన జరపే విషయం చర్చింపబడింది.

జయప్రకాశ్ ఎదుట జరిగిన ఈ సమావేశానికి అశోక్ మెహతా, సర్. ఎస్. ఎన్. మిశ్రా, శ్రీమతి మహేంద్ర కౌర్ (సిండికా) ఎస్. కె. అడ్వాని (జన) ఎస్. జి. గోరే (సోష్) హాజరయ్యారు. సి. ఎస్. డి. ముఖ్యనాయకులు ఇక్కడ తీసుకున్న సమావేశానికి ఎవరూ రాలేదు. జయప్రకాశ్ పాట్నా నుండి నేడిక్కడికి వచ్చారు.

మార్చి 6 ప్రదర్శన డిమాండ్లు, పత్రం రూపొందించే పనిని అడ్వాని, చంద్. ఎస్. మిశ్రా, ఎస్. జి. గోరేలున్న కమిటీకి అప్పగించ జరిగింది.

గవర్నరు బాధ్యతలు శ్రీ ఓబుల రెడ్డిచే నిర్వహణ

హైదరాబాదు, జనవరి 16

రాష్ట్ర గవర్నర్ శ్రీ కంజూభాయ్ దేశాయ్ ఈ నెల 25 న సదస్సు విరమణ చేసిన అనంతరం గవర్నర్ బాధ్యతలను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఓబులరెడ్డి తాత్కాలికంగా నిర్వహిస్తారని తెలియచేస్తుంది.

ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలను సీనియర్ జడ్జీఅయిన శ్రీ ఎ. పాండుశివరావు చూస్తారు.

మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశాలు తగ్గింపు

విశాఖపట్నం, జనవరి 17

మొదటి సంవత్సరం డిగ్రీ (ఎన్. ఎస్) విద్యార్థులకు 1975 మార్చి- సెప్టెంబర్‌లో జరిగే పరీక్షలను మాత్రం పార్టు I(i) ఇంగ్లీష్‌లో కొన్ని పాఠ్యాంశాలు తొలగించబడినవి. ఈ పరీక్షకు ప్రైవేటుగా హాజరయ్యే అభ్యర్థులు తాము పరీక్షలు వ్రాసే కాలేజీ ప్రిన్సిపాళ్ళ నుండి పై వివరాలు తెలుసుకోవచ్చునని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

పార్టు I (i)లో తప్పిన విద్యార్థులకు గమనిక

1974 సెప్టెంబర్/అక్టోబర్ పరీక్ష వ్రాసి అందులో పార్టు I (i) తప్పిన విద్యార్థులు 1975 ఏప్రిల్ జరగబోవు పరీక్షకు 1974-75 సంవత్సరానికి ఆంధ్రా యూనివర్శిటీ వారు బి.ఏ; బి.ఎస్‌సి; బి.కాం. మొదటిసంవత్సర విద్యార్థులకై ప్రచురించిన "సెంక్షన్స్ ఇన్ ఇంగ్లీషు"లోని పాఠ్యాంశాలే తదనవలసి వుందని ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

కేరళలో 5 ప్రతిపక్షాల ఎన్నికల ఒప్పందం

కోజికోడ్, జనవరి 16

రామన్న ఎన్నికల్లో ఒక కనీస కార్యక్రమంపై కలసి పోటీ జేసేందుకు కేరళలో ఐదు ప్రతిపక్షాలు అంగీకరించాయని మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ ఇ. కె. నయనార్ నేడిక్కడ చెప్పారు

ఎన్నికల్లోరిజర్వేషన్, వ్యవసాయకార్మిక, విద్యా సమస్యల వంటి కీలకాంశాలు కూడా ఒప్పందం కుదిరిందనీ త్వరలో వివరాలు ప్రకటిస్తామనీ అన్నారు. వివిధ పార్టీల మధ్య సీట్ల ఎంపకం గురించి చర్చలు ఇంకా జరుగుతున్నట్లు చెప్పారు ఈ సంప్రదింపులలో [illegible] పాల్గొన్నారు. [illegible] ఉన్నారు

[illegible] పరిష్కారం [illegible] ఇచ్చిన [illegible] ఉమ్మడి [illegible] సమస్యలు [illegible] కార్యక్రమాలు [illegible] అమలు చేస్తున్నారని నయనార్ అన్నారు. ప్రజా వ్యతిరేక ప్రచారంలో ఉందని [illegible] 1 తమ పాలనలోనే [illegible] ప్రచారం సమస్యలు పక్కదారి పట్టించి జనానికి ప్రచారం ప్రయత్నిస్తోందన్నారు.

సిక్కిం సమస్యపై పార్లమెంటు "విజ్ఞప్తి" పత్రం

ఐ. రా. స, జనవరి 13

భారత పార్లమెంటులో సిక్కింకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి ఉద్దేశించిన యత్నాలపట్ల విరసన తెలుపుతూ సిక్కింలో రెఫరెండం జరపాలని కోరుతూ చోగ్యాల్ ముద్దతుదారు చేసిన విజ్ఞప్తి ఏ క్రమాన్ని నేడిక్కడ ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి కర్ణ్ వాల్డీమూ అందచేశారు.

మానవ హక్కుల అంతర్జాతీయ లీగ్ ప్రెస్డెంట్ జెకోం పెస్టాక్ ఆ విజ్ఞప్తి పత్రాన్ని వాల్డీమూకు అందచేశారని ఏ. టి. ఐ. విలేకరి శ్రీ చక్రపాణి తెలియచేస్తున్నారు.

"సిక్కింపై భారత్ జరిపిన దురాక్రమణ దుర్మార్గమైనది" ప్రధాన కార్యదర్శి వెంటనే దర్యాప్తు జరిపించాలని లీగ్ తరపున ప్రెస్డెంట్ పెస్టాక్ కోరారు.

ఆయన పై మేరకు వాల్డీమూకు విడిగా ఒక పత్రం అందచేశారు.

అయితే ఆ విజ్ఞప్తి పత్రాన్ని తమకు ఎవరు అందచేసారో మాత్రం ఆయన చెప్పలేదు

అయితే ఆ విజ్ఞప్తి పత్రాన్ని తమకు ఎవరు అందచేసారో మాత్రం ఆయన చెప్పలేదు

వాస్తవ ప్రభుత్వం ఎదో నా ప్రయోజనం పై తప్ప సిక్కిం శేవలం యిలువంటి విజ్ఞప్తుల మీదకు ప్రధాన కార్యదర్శి దర్యాప్తు జరిపించే ఆనవాయితీ లేదని ఐ.రా.స. వర్గాలు తెలిపాయి.

నాలుగు సీటులుగల అసెంబ్లీ సభ్యులతో సిక్కింలో 1973 మే పరిణామాలు ప్రస్తావించారు. కాని దానిని చోగ్యాల్‌కు వ్యతిరేకంగా విశ్వాసంలేని ప్రజా ఉద్యమంగా చిత్రీకరించలేదు.

భారతదేశం పోలీసు పాలనకు, నిర్బంధకాండకు, పాల్పడిందని అందులో ఆరోపించారు.

సిక్కిం జనతా పార్టీ నాయకులు ఎల్. డి. దోర్జీని కూడా దూషించారు.

లెబనాన్ భూభాగంలో ఇజ్రాయిల్ టాంకులు

బీరుట్, జనవరి 16

ఇజ్రాయిల్ టాంకులు లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకు రావడంతో గురువారం పాలస్తీనా గెరిల్లాలు ఇజ్రాయిల్ సేనల మధ్య పోరాటం తిరిగి ప్రజ్వరిల్లింది.

నేటి ఉదయం దక్షిణ లెబనాన్‌లో తమ టాంకులు కాల్పులు జరిపాయని చెప్పి అవీవోలో ఇజ్రాయిల్ ప్రతినిధి చెప్పారు. రాత్రికిరాత్రి ఇజ్రాయిల్ టాంకులు లెబనాన్‌లోకి దొచ్చుకొచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు టాంకులను గెరిల్లాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని కూడా వారు తెలిపారు.

దక్షిణ సరిహద్దులో ఇజ్రాయిల్ సాయుధ శకటాలపై తమ శతఘ్నులు ఎదురుకాల్పులు జరుపుతున్నట్లు పీరుట్‌లో పై నిక ప్రతినిధి చెప్పారు

తిరువూరులో బియ్యం ధరలు

విజయవాడ, జనవరి 15

తిరువూరులో బియ్యం ధర 15 రోజులలో కిలోకు 60 పైసలు పెరిగింది.

15 రోజుల క్రితం కిలో రు. 1.50 పైసలకిచ్చిన మహూరీ బియ్యం రు. 2.10కు అమ్ముతూ, అక్కుచ్చు కిలో రెండు రూపాయలు అమ్ముతున్నారు. మహూరీ 75 కిలోల ఎడ్ల బస్తా రు. 105 లకు, అక్కుచ్చు రు. 100 కు అమ్ముతున్నారు

ఇంటర్‌తో సమానంగా ప్రీయూనివర్శిటీ కోర్సు

హైదరాబాద్, జనవరి 16

రాష్ట్రంలో మెడికల్ కోర్సులలో చేరేందుకు జరిగే ఎంట్రెన్స్ పరీక్షలకు హాజరయే నిమిత్తం ప్రీయూనివర్శిటీ కోర్సును ఇంటర్ మీడియట్ కోర్సుతో సమానంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం గుర్తించినదని విద్యాశాఖామంత్రి శ్రీ యం. పి. కృష్ణారావు నేడిక్కడ విలేకరులకు తెలిపారు.

సోమవారంనాడు భారత-పాక్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లి, జనవరి 17

10 సంవత్సరాలలో మొదటిసారిగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనే విషయంపై భారత, పాక్ ప్రతినిధివర్గాల మధ్య సోమవారంనాడు ఇస్లామాబాద్‌లో చర్చలు ప్రారంభమయ్యాయి

కస్టమ్స్ అధికారులతో అలవాటు అడుగుతూ యరు తెలియచేస్తున్నారు. స్థూలంగా సూత్రాలు మరియు [illegible] చర్చలు జరుగుతాయి.

కరాచీ నిబంధనలు [illegible] ప్రకారం [illegible] వాణిజ్యాలు [illegible] పరస్పరం [illegible] తీసుకోవడం [illegible] ఇచ్చుకోవడం [illegible] ఇరువైపులవారు [illegible] జనవరి 24 వరకు [illegible] వుంటుంది.

సోమవారం ఉదిరే వాణిజ్య ఒప్పందంతో రెండు దేశాల మధ్య అన్ని వాణిజ్యాలు ప్రారంభమౌతాయి.

భారతకమ్యూనిస్టుపార్టి 10వ మహాసభ సన్నాహాలు

ఒకరూపాయి

పల్నాడు తాలూకాలో రు. 13 వేలు వసూలు

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో భారత కమ్యూనిస్టుపార్టీ 10వమహాసభ నిధికి రు 40,608 మేరకు వాగ్దానాలు రాగా యిప్పటికి మొత్తం రు. 13,527 లను వసూలు చేయడం జరిగింది. తాలూకాలో మొత్తం రు. 45 వేలు వసూలు చేసేందుకు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో కృషి ప్రారంభించారు.

ఈనెల 5, 6 తేదీలలో వివిధ గ్రామాలలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నాగిరెడ్డి తాలూకా పార్టీ నాయకులు శ్రీ అప్పిరెడ్డి, శ్రీ రామాంజనేయులు పర్యటించి యీ క్రింది వాగ్దానాలను, వసూళ్లను వసూలు చేశారు.

మాచెర్లలో నిధివసూళ్ళ కార్యక్రమంలో కానసముద్రం శ్రీ యం. నాగిరెడ్డి, తాలూకా సమితి సహాయ కార్యదర్శి శ్రీ యం. అప్పిరెడ్డి, క్యాషియర్ సత్యం శ్రీ టి. రామాంజనేయులు స్థానిక కార్యకర్తలు పాల్గొనగా రు 10,700 మేరకు వాగ్దానాలు, రు 350 లు వసూలు అయ్యాయి.

కొంతమంది సానుభూతిపరులు రు1116. శ్రీ రాయపాటి రెడ్డి, శ్రీ జానకి రామయ్యలు రు 216 లు చొప్పున, సిమెంట్ కంపెనీ పావు సత్యం కొంతమంది రు 200 లు, మెకతోయిన గోపయ్య రు 158, ఒలేటి తిరిపాలు, [illegible] రామాంజనేయులు, పర్సంట్, పాండురంగారావు నాగిరెడ్డి లింగయ్య రు. 116 లు చొప్పున యిచ్చారు.

గురజాల, దైద, తేళ్లపల్లి గ్రామాలలో జరిగిన పార్టీ నిధి కార్యక్రమంలో న్యాయవాది శ్రీ జి. పేరిరెడ్డి, సమితి సభ్యులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, రైతుసంఘం అధ్యక్షులు శ్రీ తల్లా బ్రహ్మానందరెడ్డి, దైద, తేళ్లపల్లి గ్రామాల సర్పంచులు ఇందూరి వెంకయ్య, తల్లా అంజిరెడ్డిలు పాల్గొన్నారు. గురజాలలో రు 6690 వాగ్దానాలు, రు 1500 వసూలు అయింది. దైద, తేళ్లపల్లి గ్రామాల్లో రు 2687 వాగ్దానాలు, రు 1008 వసూలు అయింది.

గురజాలలో శ్రీ గుర్రం పేరిరెడ్డి రు 3116 శ్రీ కోటేశ్వరరావు రు. 516, ఒక అభిమాని రు. 500, శ్రీ రంగారావు రు 300, శ్రీ కొరిరెడ్డి రు 200, పోలుపైదారెడ్డి, బొడ్డపాటి అప్పయ్య, మరో అభిమాని రు 116 చొప్పున, అలానే రు. 100 లు చొప్పున ఎస్. యన్. టి. వో. ఒక మధ్యతరగతి ఉద్యోగి, శ్రీ అక్కయ్య చౌదరి, శ్రీ బి. ఆర్ లు వాగ్దానాలు చేశారు.

దైద - తేళ్లపల్లి గ్రామాలలో లోగడ వసూలయిన రు. 608 లు గాక శ్రీ పూర్ణచంద్రరావు 516, బి. రామకృష్ణారావు రు. 250, శ్రీ జి. శ్రీరాములు చౌదరి రు. 216, తల్లా బ్రహ్మానందరెడ్డి రు. 200, తల్లా అంజిరెడ్డి రు. 150, ఇందూరు వెంకయ్య రు. 116, శేళ్ళ మూర్తయ్య రు. 116, ఏ. కృష్ణమూర్తి రు. 100, తల్లా మల్లారెడ్డి రు 100 లు వాగ్దానం చేశారు యువ మహిళ సమాఖ్య చిల్లరగా రు. 65 లు వసూలు చేసింది. మొత్తం రు. 2687 వాగ్దానాలు, రు. 1008 వసూలు జరిగింది.

దాచేపల్లి, నడికుడి, రమావూరం శ్రీ నగరు గ్రామాల్లో మొత్తం రు. 10289 వాగ్దానాలు, రు. 8145 లు వసూలు అయింది.

ఈ కార్యక్రమంలో శ్రీ బి. శ్రీనివాసులు రెడ్డి, ఖండ్లి, ఆదం, కె. సత్యనారాయణ, కె. పరబ్రహ్మరాజు, తెనాలుల సత్యనారాయణ, నాగిరెడ్డి గోవిందరెడ్డి, గాదె గోపిరెడ్డి మాతంపాటి నారాయణ, వంకాయలపాటి సమావయ్యలు పాల్గొన్నారు.

దాచేపల్లిలో పదాతిపరెడ్డి రు. 316, షేక్ ఆదాం సాహెబ్ ప్రెస్టంట్ రు. 216 పగడాల రామకోటయ్య, వాకా జయరాం రెడ్డి, చిట్టిపోలు సుబ్రహ్మణ్యం. ఎను మర్తి వెంకటేశ్వర్లు, కవిగిరి హనుమయ్య రు. 116 చొప్పున వాగ్దానం చేశారు. ఈ రు. 1347 లు వాగ్దానం, రు 250 వసూలు జరిగింది

నడికుడి పంచాయతీలో ఒక అభిమాని రు 516, ఒక పానుభూతిపరుడు రు 500, శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రు 316, గుండా చినబాలయ్య రు 316, జి. రామమోహనరావు రు 516: గోళ్ళ మంగయ్య, సానుభూతిపరుడు సానుభూతి, చిట్టిపోలు ఆంజనేయులు. కామేశ్వరరావులు రు 216 చొప్పున శ్రీ కామేశ్వరరావు రు 200, నాదళ్ళ అంజయ్య, వడికాల వెంకటరెడ్డి, శ్రీ వెంకటేశ్వరరైస్ ఎమిల్లు యం రామచంద్రరావు కంపెనీ, శేషగిరి కంపెనీలు రు 116 చొప్పున శ్రీ వెంకటరమణ రు 100, శ్రీ రామమోహనరావు రు. 200 వాగ్దానం చేశారు. మొత్తం వాగ్దానాలు రు. 4469 లు కాగా రు. 1045 వసూలైంది.

రామాపురం శ్రీనగర్ గ్రామంలో మొత్తం రు. 4473 వాగ్దానాలు రాగా రు. 550 వసూలయింది. వీరారావు అండ్ కంపెనీ రు. 2116, తెలనాకుల సత్యనారాయణ రు. 316, శ్రీ అహరి ఎస్సి రెడ్డి రు. 216. చేముల వీరారెడ్డి, చేముల చిన వీరారెడ్డి, వీరమళ్ళ వీరరాఘవయ్య, ఇర్ల లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి గోవిందరెడ్డి, గాదె గోపిరెడ్డిలు రు. 116 లు చొప్పున వాగ్దానం చేశారు.

బ్రాహ్మణపల్లి గ్రామంలో ఒక సానుభూతిపరుడు, ఆయన మిత్రులు రు. 1116 యిచ్చారు. లోగడ 600 వసూలు చేశారు.

చేమవరం, చిన్నాయపాలెంలో తాలూకా కమ్యూనిస్టుసభ్యులు శ్రీ పిదెళ్ళ కోటేశ్వరరావు స్థానిక పార్టీ కార్యకర్తలతో కలసి ఇళ్లు ఇళ్ళు తిరగగా రు. 1500 వాగ్దానాలు, 1010 వసూళ్లు అలాగే కారుపాలెంలో రు. 3 వేల వాగ్దానం రాగా మొత్తం వసూలయింది. వీరుగుంపాళ్ళలో రు. 4026 వాగ్దానాలు రాగా 1064 వసూలయింది.

విరాళాలు వసూలు చందర్భంగా ఎక్కడకు వెళ్ళినా అంతరాలకుమించి వాగ్దానాలు, వసూళ్ళు వస్తున్నాయి తాలూకా కమిటీ మీదట్లో రు. 30 వేలకు కోటా తీసుకున్నది. ప్రస్తుతం రు. 40608 మేరకు వాగ్దానాలు వచ్చాయి. ఈ ఉత్సాహంతో రు 45 వేల వరకు వసూలు చేయాలని కమిటీ నిర్ణయం తీసుకున్నది.

నిధి వసూళ్ళ సందర్భంగా మాచర్ల, రామాపురం, నడికుడి గ్రామాల్లో జరిగిన సభలు జరిగాయి. సుమారు 2 వేల మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో శ్రీ మండపాటి నాగిరెడ్డి శ్రీ బి. శ్రీనివాసులు రెడ్డి, శ్రీటి రామాంజనేయులు, శ్రీ యం. అప్పిరెడ్డి, ఉపన్యసించి మహాసభ ప్రాధాన్యతను, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు.

చల్లపల్లిలో శ్రీ రాజేశ్వరరావు సమావేశం

చల్లపల్లి, జనవరి 16

దివి తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం జనవరి 21 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు చల్లపల్లి కమర్షియల్‌లో జరుగుతుంది.

సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ 10 వ మహాసభ ప్రాముఖ్యతను గురించి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తుంగ రాజేశ్వరరావు రిపోర్టు యిస్తారు.

ఈ సందర్భంలో దివి తాలూకాలో కమూలు చేసిన పార్టీ నిధి లక్ష రూపాయలు శ్రీ రాజేశ్వరరావుకు సమర్పించబడుతుంది.

పక్కలగడ్డ గ్రామంలో మహిళ అమ్మకం; ప్రచారం

దివి తాలూకా, పక్కలగడ్డ గ్రామంలో సంక్రాంతినాడు వ్యవసాయ కార్మిక పేటల్లో మహాసభ ప్రాధాన్యతను వివరిస్తూ యింటింటికి తిరిగి ప్రచారం చేయడంతో వాణ రు. 5, రు 2 రు. 1లు మహిళను అమ్మడం ద్వారా రు 1400లను వసూలుచేశారు.

మహిళద్వారా నిధుల సేకరణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నది.

విజయవాడ మహా ప్రదర్శనకు పెద్దసంఖ్యలో వెళ్ళాలని ఉత్సాహాన్ని శ్రీలు, పురుషులు ప్రకటిస్తున్నారు. డబ్బు సమస్యలేని ఇంట్లో నిధుల్లో కూడా యిచ్చారు. పక్కలగడ్డలో మహిళద్వారా రు. 1000 లు స

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

రహదార్లు భవనములశాఖ – దేవులపాట

వేలం నోటీసు

ఈ క్రింది షెడ్యూలులో వివరించిన ప్రకారము 1888 వ దాను శాసనాల్ని అండ్ పబ్లిక్ ప్రెమిసెస్ ఆక్టు 11 యందలి నిబంధనల ప్రకారము తేది 1-4-1975 నుండి 31-3-1976 వరకూ ఒక సంవత్సర కాలము బహిరంగ వేలం పద్ధతి ద్వారా కింద సంతకం చేసిన వారు ఈ క్రింది షెడ్యూలులో ఇచ్చిన వివరములు గల వరుసలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వద్ద నిర్ణీత సమయానికి ముందు వేలం పాటదారులు తమ పేరు నమోదు చేసుకొని తగిన ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. వేలం పాటలో పాల్గొనదలచినవారందరు వేలం కాలమందు తమ నోటరీ సర్టిఫికేటు దాఖలు చేయవలెను.

షెడ్యూలు

వరుస నెం.	పేరు	నోటీసు జారీ చేసిన తేదీ	వేలంపాట జరుగు తేదీ	రుసుము చెల్లించిన ప్రధానమైన వివరము	వేలం జరుగు స్థలం	వేలం జరుగు అధికారి
1.	మాదలాయపాలెం నర్సాపురంతాలూకా	13-2-75	శనివారం 11.00 గంటలకు	ఈ 100000/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము (R&B) విజయవాడ	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి దాఖలు పరచిన పాటదారు
2.	కోడేరు నర్సాపురంతాలూకా	రిలా	రిలా	ఈ 10000/-	రిలా	రిలా
		రిలా	రిలా	ఈ 15000/-	రిలా	రిలా

(సం.) పి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి., పెన్షనర్ డివిజన్, భీమవరం

No. 13/Advt/75 D. 2-1-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ

టెండరు నోటీసు

1-4-1975 నుండి 31-3-1976 వరకు ఒక సంవత్సర కాలానికి తక్కువ కాకుండా అయిదుగురు సప్లయి చేయుటకు గుర్తింపబడిన వరములు/కాంట్రాక్టర్లు నుండి సీలుచేసిన టెండర్లు డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ బయాలజీ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ 500028 వారిచే కోరబడుచున్నవి.

క్రమ నెం.	అయితము పేరు	సప్లయి చేయుటకు కావలసిన మొత్తం
1.	లాక్ గ్లాసు సీసాలు	2,00 000 నెంబర్లు
2.	లాక్టో పెప్టన్ బాక్టీరియాలజికల్	1,000 కిలోలు
3.	ట్రిప్సిన్ (2000 B/G మెర్క్)	27 కిలోలు
4.	పోడియం థయోగ్లైకోలేట్ (కోడ్ నం L-120 అక్రైతి)	25 కిలోలు
